
కథ

# నీవే-ఓడిపోయావా!

షేక్ మస్తాక్ వలి



**జాలువారే కొండ నీరు కోనేరు చేరడం మా ఊరి ప్రత్యేకత. మాకవే తాగు నీరు. కదిలే అలలు, కదలాడే తామరాకులు, తలలూపే కమలాలు, వాటిపై తుమ్మెదలు, ఎగిరే పక్షులు, ఒడ్డునాడే పిల్లల కేరింతలు...ఓః! అదో ఆనంద హేల! ఆ పక్కనే ఆలయం. ఆవరణ మల్లే, సన్నజాజి, సంపంగి, నందివర్ధనం, నాగమల్లెలతో గుభాళిస్తోండేది. నిత్య పూజలు, నిండు నైవేద్యాలు జరిగేవి. నైరుతి పెంకుటిల్లు పూజారి రంగాచారి నివాసం. నలభైలో తెల్లగా, విభూతి రేఖలో మెరుస్తోండే వాడు. గుడే అతని లోకం. ఆయన భార్య శారదాంబకు భర్తే దైవం. వారేకైక సంతానం లత. అందాల భరణి. ఆనందాల హరిణి. ఆమె నా క్లాస్‌మేట్. కోనేటి చుట్టూ ఊరుంది. దేవాలయం పేరుతో అది నరసింహగిరైంది.**

మా డాబా తూర్పు వీధిలో ఉంది. అమ్మ నాన్నలకు నేనొక్కడ్నే. మాది పదెకరాల కమతం. నే బడిలో చేరిన రోజే గోపి, లతలు చేరారు. గోపి పొరుగింటబ్బాయి. ఆడబిడ్డల తరువాత మగబిడ్డ. గారాల అడ్డ. నాకు మిత్రుడు. లతా మా జట్టే! చదువులు వారి వారిళ్లల్లో సాగినా, ఆటలు ఏదో ఒకరింట్లోనే ఉండేవి. శలవైతే గుళ్లోనే మకాం. దాగుడు మూతలు, వామన గుంతలు, ఛుక్ ఛుక్ పుల్ల, నాలుగు స్తంభాలాటలు సాగేవి. ఉదయం, సాయంత్రాలే వాటి పరిధి. ఎంత సేపైనా అలుపు లేదు. ఆకలి కాదు. అదో వింత లోకం. మంచి కాలం. ఉన్నదంతా ఉత్సాహం. ఆనందం...అనురాగం...ఆప్యాయం! నిజంగా ఆ రోజులెంత హాయి!

చదువులు ప్రైమరి దాటాయి. వయస్సులు పెరిగాయి. లత కొత్త సోయగాలు సంతరించుకొంది. స్నేహం పెరిగింది. మేమిద్దరం రోజూ మాట్లాడుకోకుండా ఉండలేకున్నాం. ఆటల్లో ఎవరికి దెబ్బ తగిలినా రెండో వాళ్లకేదో బాధ. లత తాయిలాలు గోపికి తెలియకుండా నాకిచ్చేది. నేనూ అంతే. వాడూ మంచి స్నేహితుడే. కానీ మేము పరిధి దాటాం. అప్పుడప్పుడు లత స్కూల్‌కి డుమ్మా కొట్టేది. కారణం చుట్టాలొచ్చారనేది. ఒకసారి మామయ్యని ఒకతన్ని చూపింది. పేరు అనంతాచారి. మాకంటే ఏడెనిమిదేళ్లు పెద్ద. ఆడ మగకు మధ్యగున్నాడు.

''కొజ్జాయేమో!'' గోపి అన్నాడు.

''అరవకురా...వింటాడు!'' వారించా.

అతన్ని మేము ఆట పట్టించేవాళ్లం. అతను మిర్రి మిర్రి చూసేవాడు. లతా మాకే వంత పాడేది.

అప్పటి సంఘటనొకటి......

కోనేటి ఒడ్డున దాగుడు మూతలాడుతోన్నాం. లత దొంగ. తలో మూల దాక్కొన్నాం. అనంతాచారి అరుపులతో ఉసికొల్పి పరుగెత్తాడు. శబ్దం దిశగా వెళ్లిన లత నీళ్లల్లో పడింది. హడావుడికి కళ్ల గంతూడింది. ప్రమాదం గుర్తించి గోపి కేకలేశాడు. నేను వేగంగా పక్కనే ఉన్న పొడవాటి కర్రను లత దగ్గరకేసి కొన పట్టుకొన్నా. అదృష్టం రెండో కొన ఆమెకు దొరికింది. బలంగా లాగాం. దాపుకొచ్చిన లతను నీళ్లల్లో దిగి ఒడ్డుకు చేర్చా. గండం గడిచింది. భయంతో కంపించే లత నన్నల్లుకొంది. నేను పొదవి పట్టుకొని ఓదార్చా. ఈ లోగా ఆచారి దంపతులు పరుగునొచ్చి కూతుర్ని అక్కున చేర్చుకున్నారు. నా సమయస్ఫూర్తిని మెచ్చుకున్నారు. ఆరోజు నుంచి మా ఆకర్షణింకో మెట్టు పెరిగింది.

టెన్త్ అయింది. ఇంటర్‌కొచ్చాం. ఆ రెండేళ్లు చదువుకే అంకితమయ్యాం. పరీక్షలయ్యాయి. రిజ



ల్టొచ్చాయి. నే కాలేజీ ఫస్టొచ్చాను. లత ఆర్డనరీ పాసైంది. గోపి తప్పాడు. ఆపై రెండు నెలల్లో నాకు ఎంసెట్ ర్యాంకొచ్చింది. ఆ రోజులలా ఊరు, పరిసరాలు, గుడి, గోపి, స్నేహం, లత సహచర్యంతో వేగంగా దొర్లాయి.

ఆ పై ఓ మలుపు.....

నేను ఇంజనీరింగ్ చేయడానికి మా కుటుంబం ఊరొదలాల్సొచ్చింది. ఉన్న పొలం కౌలుకిచ్చాం. రేపే ప్రయాణం.

సాయంత్రం కోనేటి దగ్గర లతను కలుసుకొన్నా. పసుపు లంగా, జాకెట్టు, నీలం ఓణి, ఆకుపచ్చ గాజులు, పెద్ద రింగులు, రెండు జడలను కలిపే సన్నజాజుల దండలతో కాటుక కళ్లు కదుపుతోన్న ఆమె నీరెండలో మెరుస్తోంది.

అందాన్ని ఆరాధిస్తోన్నా.

''ఏంటా చూపు? కొరుక్కుతింటావా?'' లత నవ్వింది. పలు వరుస తళుక్కుమంది. బుగ్గలు సొట్టపడ్డాయి.

''అదే అనుకొంటున్నా! మరెటు నుంచి మొదలుపెట్టమంటావ్?'' కొంటెగా చూశా.

''బాబోయ్! చాలానే ఉందే!''

''తమకంటేనా!'' ఇద్దరం నవ్వుకొన్నాం.

ఆపై అలలు చూస్తూ చాలా సేపు ఆలోచనల్లో కూరుకుపోయాం.

''మీ నాన్న పై చదువులకు పంపరా?'' నేనడిగా.

''లేదు! అమ్మ ఒప్పుకోవడం లేదు.'' ''అలాగా!''

''అందుకు నాకేం బాధ లేదు.''

"మరెందుకో?"

"నిజం చెప్పనా?"

"ఊఁ!"

"నువ్వెళ్లడం భరించలేకున్నా. రాత్రంతా నిద్ర లేదు" ఆమె ముఖం వివర్ణమైంది.

"నాకూ అలాగే ఉంది లతా! ఏం చెయ్యాలో తోచడం లేదు."

"ఏమో రామూ! నాకెందుకో భయమేస్తోంది. తిరిగి మనం కలవమేమో అనిపిస్తోంది" కన్నీటి తెరలు కదలాడ్తోన్నాయి.

"అలా అనకు లతా! అలా అనకు. మన ప్రేమ పదిలంగా ఉన్నన్నాళ్లు అదేం జరగదు" నా మనసు ద్రవించింది.

"అలా అని ప్రమాణం చేయి రామూ...!" గొంతు జీరపోతుంటే ఆమె చేయి చాపింది.

"ముమ్మాటికి లతా! ముమ్మాటికి" చేతిలో చేయేశాను.

"చాలు రామూ! చాలూ!" అకస్మాత్తుగా ఆమె నా ఎదపై వాలింది. పొదివి పట్టుకొన్నా.

ఆ స్పర్శలో ఎంత తీయదనం! ఎంత ఆనందం!

"రామూ!రామూ! ఈ బంధం శాశ్వతం చేయ్! శాశ్వతం చేయ్" ఆమె పలవరిస్తోంది. చెంపలపై కన్నీరు జాలువారుతోంది.

గుండెలోతుల్లోంచి పొర్లుకొచ్చిన ఆ హామీతో వీడ్కోలు జరిగింది.

మరునాడే హైదరాబాద్ చేరాం. ఆపై గతంతో నిమిత్తంలేని ఏడేళ్ల యాంత్రిక జీవితం. ఇంజనీరింగ్ డిగ్రీ, గేట్, ఎంటెక్, సైంటిఫిక్ ఆఫీసర్ల ఉద్యోగాలతో కరిగిపోయింది.

కొత్త జీవితానికి అలవాటు పడ్డ నాన్న ఊర్లో భూమిని అమ్మి సిటీలో ఇల్లు, వ్యాపారం ఏర్పర్చుకొన్నారు. ఇక ఊర్లో మిగిలింది డాబా. అలా పాత బంధాలు పలుచపడ్డాయి.

తొలిరోజుల్లో లత తలపులు నన్నొదల్లేదు. అంటిపెట్టుకొని అల్లరి చేసేవి. ఊరించేవి. ఉసికొల్పేవి. శలవల్లోనైనా వెళ్దామనుకునేవాణ్ణి. కానీ నాన్న ఒప్పుకోలేదు. చదువు..చదువని నిర్బంధించేవాడు. కోచింగని, రివిజనని, ఎగ్జామ్స్ని, ఇంటర్వ్యూలని, షార్ట్ లిస్టని, జాబ్ అని, రీసెర్చ్ రిపోర్ట్స్ అని అలా ఊహించలేని టైం షెడ్యూల్లో కూరుకుపోయాను. ఆ ఒరవడిలో గుడి, బడి, కోనేరు, ఆటలు, గోపి, చివరకు ప్రియమైన లత జ్ఞాపకాలను తెలియని మరుపు తెరలు కప్పేసాయి. తిరిగి చూస్తే ఏముంది? స్పందన, బంధన లేని జీవితం. ఆనందం లేని ఆర్భాటం! రక్తికట్టని నాటకం! ఎలాగో ఇన్నేళ్లకు కలిసి వచ్చింది. ఊర్లో ఇంటికి బేరమొచ్చింది. నాన్న వెళ్లలేని స్థితిలో నేను బయలుదేరాను. నేను వస్తున్నట్లుగా గోపికి లెటర్ రాశాను.

రైలు దిగి బస్సెక్కాను. కిటికీ పక్కగా కూచొని, కదులుతోన్న పొలాలు, ఫైర్లు, కుంటలు, చెట్లు, పక్షులు...చూస్తుంటే తెలియకుండానే గతం మెదిలింది.

"ఎక్కడికండీ?" కండక్టరడిగాడు.


"ఆఁ!" ఉలిక్కిపడి, "నరసింహగిరి" అన్నా. టిక్కెటిచ్చాడు.

మళ్లీ ఆలోచనలు లత చుట్టే....

'జరిగిన జాప్యానికి కోపం తెచ్చుకొని బుంగ మూతి పెడుతుందా? ఆ ముద్దు మోమును చేతుల్లోకి తీసుకొని, బ్రతిమలాడాలి. ముందు బెట్టు చేసినా చివరకి కరిగిపోతుంది. అప్పుడు అమాంతం దగ్గరకు లాక్కొని అవాక్కు చేయాలి' మూత బడ్డా కళ్లు మేలుకొనే ఉన్నాయి.

మూడు గంటల్లో నరసింహగిరి వచ్చింది. బ్రీఫ్ కేస్తో బస్సు దిగాను.

ఎదురుగా గోపి! చిన్ననాటి స్నేహితుడు ఏడేళ్ల తేడా కొట్టొచ్చినట్లుంది. లావయ్యాడు. మీసాలు పెంచాడు.




"రామూ!" తేలిగ్గానే గుర్తించాడు.

"గోపీ!" ఆప్యాయంగా కౌగిలించుకొన్నాను.

"ఎన్నాళ్లకెన్నాళ్లకురా!" వాడు పొదివి పట్టుకొని కన్నీరు తుడుచుకుంటూ దారి తీశాడు.

చలించిన మనస్సుతో కదిలాను.

బస్టాండ్ దాటుతుంటే దూరంగా అరుపులు వినబడి అటు చూసాం. పిల్లలు మతి స్థిమితం లేని స్త్రీని ఆటపట్టిస్తున్నారు. చూస్తుండగానే ఆమె పారిపోయింది.

"పాపం పిచ్చిదిలాగుంది!" చూపు మరల్చుకుంటూ అన్నా.

"అవును పిచ్చిదే! " గోపి గొణిగాడు.

ఇద్దరం ఇంటికి చేరాం.

వచ్చిన పని అయింది. బేరం సెటిలైంది. అడ్వాన్సిచ్చారు. నెల తర్వాత రిజిస్ట్రేషన్. వ్యవహారం గోపే నడిపాడు.

మధ్యాహ్నం భోజనాలయ్యాక మేడపై గదికి చేరి మాటల్లో పడ్డాం. లత సంగతడగటానికదే అదననిపించింది.

"మన క్లాస్ మేట్సందరూ బాగున్నారా?"

"ఆఁ!" ముక్తసరిగా అన్నాడు.

"మరి... మరి.... లత! "

"ఆహాఁ! ఎంత తీరిగ్గా అడుగుతున్నావురా! ఇంత సేపు గమ్మునుంటే మరిచిపోయావనుకున్నా! అయినా ఇన్నేళ్లు పట్టిందిరా ఆమె నీజ్ఞాపకాల్లోకి రావడానికి! " మాటలు నిష్ఠూరంగా ఉన్నాయి.

"గోపీ!" స్వరం పెంచాను.

"అవున్రా! నీ అంతట నువ్వే ప్రస్తావించే దాకా చెప్పొద్దనుకొన్నా! అయినా నీవేం చేస్తావురా...దేవుడే ఆమెతో ఆడుకుంటే!" గోపీ కంఠంలో జీర.

"ఏమైందిరా?" ఆత్రంగా అడిగాను.

"ఏం చెప్పమంటావురా? మనం విడిపోయిన రెండేళ్లకు వాళ్ల నాన్న పెళ్లి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. లతకిష్టం లేదు. అప్పట్లో అనేక సార్లు వచ్చి నీ వివరాలడిగేది. దాంతో ఆ లేత మనస్సుపై నీ ప్రేమ ముద్ర బలమైందని గ్రహించాను. కానీ ఏం చేయాలి? నీ సమాచారమే తెలియదాయే! మమ్మల్ని, మా బంధాల్ని మరిచిన నీకు విషయమెలా చేర్చాలో అర్థం కాలేదు. చివరికొకరోజు నీ కోసమై బయల్దేరాను. సరిగ్గా అప్పుడే ఆమె తల్లి పాము కాటుకు బలైంది. ఆ దిగుల్లో ఆచారిగారు నెల తిరక్క ముందే కాలం చేశారు. ఆమె ఏకాకైంది. చుట్టాలు షాక్లో ఉన్న ఆమెను వాళ్ల మామయ్యకిచ్చి బలవంతపు పెళ్లి చేయాలనుకొన్నారు...."

"ఏది?.... ఆ కొజ్జాకా?" పెద్దగా అరిచా.

"అవును...వానితోనే... అంతే కాదు. ఆ పై జరిగింది ఇంకా ఘోరం..." చెప్పటం ఆపి కన్నీరు తుడుచుకొన్నాడు.

ఊపిరి బిగపట్టి వింటున్నా.

"రేపు పెళ్లనగా ఆమె పిచ్చిదైంది. అంతే! ఆ కొజ్జా పత్తా లేకుండా పారిపోయాడు. చుట్టాలు ఒక్కొక్కరుగా జారుకొన్నారు. సుడిగుండాన దొరికిన గడ్డిపోచలు చేజారాయి,. ఏకాకిగా మిగిలింది. కొత్త పూజారి పరంధామయ్య వాస్తు నెపంతో పాతింట్లో చేరమన్నాడు. అది పాడుబడింది. మతిలేని లతను దగ్గరకు తీసిన పరంధామయ్యే ఆమె ఆస్తి, మంచి, చెడు వగైరాలు చూస్తున్నాడు. రోజులో ఎక్కువ సేపు కోనేరు దగ్గరే తిరుగుతూ స్వగతంగా మాట్లాడుకొంటుంది. కానీ, రామూ! అంత పిచ్చిలోనూ, నన్ను చూసినపుడల్లా రాము వస్తాడా? అని అడుగుతుంది. బదులు చెప్పేలోగా నే....రాడు...రాడు! మరిచిపోయాడుగా! అనుకుంటూ పారిపోతుంది. ఇంకేం చెప్పనా! ఆ బేల మనస్సులో ఎన్ని ఆశలో? ఎన్ని అడియాశలో? ఏం చేయగలం? ఆమె పోషణార్థం పరంధామయ్యగారికి కొంత పైకం ఇవ్వడం తప్ప...'' అతని కళ్లింకా తడిగానే ఉన్నాయి.

"ఓ గుడ్ గాడ్! వాట్-ఏ-హెల్! అనుకున్నదేంటి? జరిగిందేంటి? లతా!...లతా! నేనెందుకింత కఠినంగా మారాను! ఇన్నేళ్లు మరుపు తెర నన్నెలా కప్పేసింది. మిత్రుడిగా గోపికున్న ఆర్ద్రత కూడా ప్రేమికుడిగా నాలో మిగల్లేదా! నిజంగా నేనెంత తప్పు చేశాను.'' ఆలోచన పిప్పి చేస్తుంటే మౌనంగా ఉండిపోయాను.

"రామూ! విధి ఆడిన నాటకంలో పరాకాష్ట చెప్పమంటావా?''

తలూపాను.

"ఉదయం బస్టాండ్ దగ్గర పిచ్చామే....''

"లతా!'' పెద్దగా అరిచాను. ఆ దృశ్యం లీలగా మెదిలి కన్నీరుబికింది.

"ఆఁ!ఆఁ!'' అతనింకోమారు కళ్లు తుడుచుకున్నాడు.

"ఏమిత్రా...ఇది వినటానికా నేనొచ్చింది?'' మ్రాన్పడి చూస్తోన్నా.

"విన్నా...వినకపోయినా...జరిగిందదీ!'' గోపీ భారంగా లేచెళ్లి పోయాడు. నా మనస్సు బాధతో బరువెక్కింది.

తరువాత ఒంటరిగా గుడి దగ్గరకెళ్లాను.

కళకళలాడుతుండే లతా వాళ్ల ఇల్లు వెలవెలపోయింది. ఆవరణలో చెట్లన్నీ ఎండిపోయున్నాయి. రాలిన ఆకులు, వాడిన పూలు, పూడ్చని పరిసరాలు వెక్కిరిస్తోన్నాయి.

వెతుక్కుంటూ కోనేరు వైపు నడిచాను. గానుగ చెట్టు కింత అరుగు పై కూర్చున్న స్త్రీని చాలా సేపు పోల్చుకోలేకపోయాను.

ఆమె....లత!

గతి తప్పి మతి పోయిన పడతి!

అలా చూస్తోంటే గతం అలలు అలలుగా కదలాడింది.

బుడి బుడి నడకలతో బడి చేరిన లత, అమాయకపు చూపులతో ఆకర్షించిన లత, చిన్ని చిన్ని చేతులతో స్నేహాన్ని పెంచిన లత, తాయిలాలు పంచిన నెచ్చెలి లత, ప్రేమను పెంచి, పంచిన రాగమయి లత, మనస్సు విప్పి హృద్యంగా వీడ్కోలిచ్చిన లత...ఒక్కొక్కరుగా గుర్తొచ్చి నా హృదయం బరువెక్కింది. తన ఈనాటి ఈ స్థితికి కారణమైన నా పై నాకే అసహ్యమేసింది.

'ఎందుకు? ఎందుకు? ఎందుకిలా జరిగింది? నిజంగా విధి ఇంత కఠినమా? పరిస్థితులింత శాపమా? దేవుడా! ఎదురుగా ఉన్నది నా లతేనా! పోలికే లేదే! నా ప్రేయసి లోని ఆనాటి సోయగమేమైంది? ఆ మార్దవమేమైంది? ఆ కిలకిల నవ్వులు, చలాకీ చూపులు, చిలిపి చేష్టలు, గిలిగింతల వెక్కిరింతలు, మురిపించే హొయలు...అన్నీ ఎటెగిరిపోయాయి? వాటికి రెక్కలెలా వచ్చాయ్!' గుండె పిండినట్లయింది. కన్నీటి జీరలు కదలాయి. శరీరంలో సన్నని వణుకు. దగ్గరికెళ్లా. ఆమె గమనించలేదు.

ఆమె చూపుల్లో నిర్వేదం. కదలికల్లో నిస్పృహ నన్ను కదిలించేశాయి. మనస్సు ఆర్ద్రమవుతుంటే



వాత్సల్యంగా తలపై చేయేశా!

అంతే సివంగిలా తల విదిలించింది. నాసిక పుటలు ఎగసి పడుతున్నాయి. చూపులు నిశితంగా ఉన్నాయి. "రా...మూ....నా!'' క్రమంగా ముఖంలో రంగులు మారి పెదాలు కదిలాయి.

"ఆఁ!'' పిచ్చిలోనూ గుర్తించినందుకు ఆశ్చర్యపోయాను.

ఆపై చాలా సేపు ఒకర్నొకరు చూసుకుంటూనే ఉండిపోయాం. భానుని లే కిరణాలు మమ్మల్ని లాలిస్తోన్నాయి. నీటిగాలి ఈల వేస్తోంది. పక్షుల కిలకిలలు స్వాగతిస్తున్నాయి.

"పిచ్చటగా!....తెలిసి పరుగెత్తు కొ....చ్చా...'' గొంతు పూడుకుపోయింది.

"అబద్ధం...అబద్ధం!'' గట్టిగా అరిచింది. ఎద ఎగసి పడుతోంది. ముఖం జేవురించింది. కళ్లు నిప్పులు చెరిగాయి. శరీరం చెమటతో ముద్దయింది. అవయవాలు కంపించాయి. స్పృహ కోల్పోతుందేమోనని పొదివి పట్టుకొని అలాగే చూస్తున్నా.

"ఒకటి కాదు...రెండు కాదు...ఏకంగా ఏడేళ్లు మాట మరిచిన నీకు...నేను, నా పిచ్చి గుర్తున్నాయా? నేను నమ్మను. నేను నమ్మను'' పెల్లుబికిన దుఃఖంతో ఆమె గొంతు పెగల్లేదు. ముఖానికి చేతులడ్డం పెట్టుకొని పొగిలి పొగిలి ఏడ్చింది.

"లతా! నీకు పిచ్చిలేదా?'' మాటల్లో రూఢీ అవగా ఆనందంగా అరిచా.

"నాకే పిచ్చిలేదయ్యా! పిచ్చి ఈ లోకానికే ఉంది. మాటిచ్చి మరిచే పిచ్చి నీకు! నా ఇష్టాన్ని తుంగలో తొక్కి పెళ్లి చేయాలనే పిచ్చి చుట్టాలకు! మగతనం లేకున్నా పెళ్లి కావాలనే పిచ్చి... మామయ్యకు! నిస్సహాయను అనుభవించాలనే పిచ్చి... మగజాతికి! అన్నింటికి మించి ఆడదాన్ని వంచించాలనే పిచ్చి..ఆ విధాతకు ఉందయ్యా....'' ఆవేశమెక్కువై మాటలు పూడుకుపోయాయి.

"ఇప్పుడేం చేస్తావ్? ఎలా ఓదారుస్తావ్? ఆశలు కల్పించావు! అనుభూతులు పెంచావు! ఆడిన ఆటలు, పాడిన పాటలు, చేసిన బాసలు, చెప్పిన ఊసులు...అన్నీ మరిచి నిమ్మకు నీరెత్తావ్! మరి కాలమాగిద్దా? కరవక మానిద్దా! చెప్పు'' అంత

## ప్రీతి జింటా పెళ్లి క్యాన్సిల్?

సొట్టబుగ్గల సుందరి ప్రీతీ జింటా పెళ్లి క్యాన్సిల్ అయినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. ప్రముఖ వ్యాపారవేత్త నెస్ వాడియా, ప్రీతీజింటా త్వరలోనే పెళ్లి చేసుకుంటారన్న వార్తలు గత కొద్ది కాలంగా బాలీవుడ్‌లో వినిపిస్తున్నాయి. ఐపిఎల్ పార్టనర్ షిప్‌తో వీరి ఇద్దరి మధ్య ఉన్న బంధం మరింత బలపడిందని అనుకొన్నారు. ఐపిఎల్ విషయంలో అందరి అంచనాలు తారు మారు కావడంతో వీరిద్దరి మధ్య ఉన్న సంబంధం కూడా చెడిందని పలువురు అంటున్నారు. వీరి సంబంధం బెడిసికొట్టడానికి ఐపిఎల్ ఒక్కటే కారణం కాదని వారు చెబుతున్నారు. వాడియా పెళ్లికి ముందే ప్రీతికి కొన్ని కండిషన్స్ పెట్టాడని వినికిడి. పెళ్లి తరువాత ప్రీతి సినిమాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఇంటికే పరిమితం కావాలన్నది వాటిల్లో ముఖ్యమైన కండిషన్. ప్రీతికి ఈ కండిషన్స్ నచ్చకపోవడంతో వాడియాను దూరంగా ఉంచుతోందని సమాచారం. ఇక వీరిద్దరికి మధ్య ఉన్న సంబంధం పూర్తిగా తెగిపోయినట్లేనని సినీజనాలు అంటున్నారు.


# అన్నమయ్య మధుర భక్తి

చిన్ని శిశువు చిన్ని శిశువు
యెన్నడూ చూడమమ్మ యిటువంటి శిశువు

తోయంపు కురులదోడ దూగేటి శిరసు, చింత
కాయలవంటి జడలగములతోడ
మ్రోయుచున్న కనకపు మువ్వల పాదాల తోడ
పాయక యశోద వెంటి బాఱాడు శిశువు

ముద్దుల వ్రేళ్లతోడ మొరవంక యుంగరాల
నిద్దంపు జేతుల పైడి బుద్ధులతోడ
అద్దపుం జెక్కులతోడ నవ్వులవ్వల నినంత
గద్దించి యశోదమేను కౌగిలించు శిశువూ

బలుపైన పొట్టి మీది పాలచాఱల తోడ
నులివేడి వెన్నదిన్న నోరితోడ
చెలగి నెడిదే వచ్చి శ్రీ వేంకటాద్రిపై
నిలిచి లోకములెల్ల నిలిపిన శిశువు



ఈ కీర్తనలో చిన్నికృష్ణుడు పారాడే దృశ్యాన్ని తాళ్లపాక అన్నమాచార్యులు కడు రమణీయంగా వర్ణించారు. రేపల్లెలోని స్త్రీలు చిన్ని కృష్ణుని చూసి ఇలా అంటున్నారు. 'ఇంతవరకూ ఎన్నడూ చూడని శిశువు చిన్నవాడే కాని వన్నె చిన్నెలున్నవాడు! తల్లి యశోదమ్మ ఆ చిన్ని కృష్ణుని జుట్టు ఎగదువ్వి జడపాయలు తీసింది. వాటిని చింతకాయల వంటి ఒంపులతో దట్టంగా ఒకటిగా అల్లింది. తలను ఆడిస్తూ వస్తున్న చిన్నవాడి చిరుపాదాలకు బంగారు మువ్వల అందెలను తల్లి యశోదమ్మ అలంకరించింది. బంగారు అందెలు ఘల్లు ఘల్లుమని మోగుతుండగా తల్లి వెంట యశోద వెంట పారాడుతూ అందరికీ కనువిందు కావిస్తున్నాడు. వాడి బుల్లి వ్రేళ్లకున్న ఉంగరాల మెరుపు చెప్పనలవి కాదు. ఆ ఆభరణాల మెరుపులను చూసి చిన్ని కృష్ణయ్య కళ్లు తళతళ మెరుస్తున్నాయి. ముద్దు మాటలాడుతూ వచ్చి చిన్ని కృష్ణుడు తల్లిని కౌగిలించుకున్నాడు. బొజ్జనిండా పాలు తాగిన పాలచారలతో వెన్న తిన్న నోటితో వచ్చి, అదిగో ఆ తిరుమల కొండపై కొలువుండి ఈ జగత్ అంతటినీ కాపాడే ఆ శిశువే శ్రీవేంకటేశ్వరుడు!'

చిత్రం, వివరణ
డా. చెలికాని మురళీకృష్ణారావు

రాత్మ నిలదీస్తోంటే ఆమెను దగ్గరకు తీసుకొన్నాను.

''రామూ! నీ మాట నమ్మాను. మనసిచ్చాను. కానీ ఎలా? ఎలా నిన్ను చేరాలి? అన్వేషించి...అన్వేషించి అలసి పోయాను. అమ్మ పాము కాటుతో, నాన్న ఆమె దిగులుతో వెళ్లిపోయారు. అటు ఇటూ కానీ మామయ్యకు నన్ను కట్ట బెట్టాలని చూసారు. నా ప్రేమను, నా ఇష్టాన్ని వినే నాధుడే లేడు! అప్పటికే ఏడ్చాను, మొత్తుకున్నాను. చివ రకి ఎదురు తిరిగాను. ఒత్తిడి పెరిగింది. కరుణ చూపమని వేడుకొన్నా. ప్రయత్నమాగలేదు. గత్యంతరం లేక పిచ్చి నటించా! మామయ్య పారిపోయాడు. పెళ్లాగింది. బంధు వులు వెళ్లిపోయారు. ఒంటరైన ఆడదాన్ని అనుభవించా లనే తోడేళ్లలాంటి మగవాళ్ల నుంచి నన్ను నేను కాపాడు కోవడానికి పిచ్చినే కవచంగా ఎంచుకొన్నాను. ఇన్నేళ్లు ఆ కవచాన్ని కప్పుకొని, శీలాన్ని కాపాడుకుంటూ జీవచ్ఛ వంలా బ్రతుకుతున్నా! ఏనాటికైనా నీవొస్తావనే ఒకే ఒక ఆశ నన్నిన్నాళ్లు చావకుండా చేసింది. అంతే! అంతే!'' ఆమె రెండు చేతులు గాలిలో తిప్పుతూ ఏడుస్తోంది.

''చాలు లతా! చాలు! ఇక నేను వినలేను''చెవులు మూసుకొని, గుడి శిఖరం వైపు చూస్తూ, ''దేవా! పూవు లాంటి నా లతను వెతల పొదలో నలిపావు గదయ్యా! ఏమైనా నా లత ఎంచుకున్న పిచ్చి కవచాన్ని ఛేదించలేక నీవే ఓడిపోయావ్...స్వామి...నీవే ఓడిపోయావ్!'' అని ఆక్రోశించాను.

ఆపై ఆమెను ఓదార్చి పరంధామయ్య గారింటికి తీసు కెళ్లాను. లత పిచ్చి నటనేనని తెలిసి ఆ కుటుంబం సంబర పడింది. గ్రామస్తులు నివ్వెరపోయారు. గోపి అయితే సంతోషంతో గంతులేశాడు.

ఆ రాత్రంతా నాకు నిద్రలేదు. ''లతకెలా న్యాయం చేయాలి?'' అనే ఆలోచన నన్నతలాకుతలం చేసింది. అది ఉదయానికి గాని తెమల్లేదు. వెంటనే గోపికి చెప్పాను వాడు సరేనన్నాడు.

రెండ్రోజుల తర్వాత నా నిర్ణయం అమలైంది.

పరంధామయ్య దంపతులు, గోపి తల్లిదండ్రులు, మా అమ్మా నాన్నలు, చుట్టాలు, పెద్దలు గుడికి చేరుకొని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం రెండుకు గోపీ, నేను గుడికి వెళ్లాం.

మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారి సన్నిధిలో లత నా జీవిత భాగస్వామి అయింది. మరుగైన శోభ తిరిగి రాగా లత నా ఎదపై వాలి ఆనందంతో వెక్కి వెక్కి ఏడుస్తూ చిన్న పిల్లలా కొడుతోంది. ''ఏడ్వటానికి నీకు కన్నీళ్లెక్కడ మిగిలాయ్....కన్నా!'' కౌగిట్లో కరుగుతున్న లతను లాలించాను.

*

చిరునామా:
ఎస్.కె. మస్తాన్ వలీ
ప్లాట్ నెం: 46, అశోక్ కాలనీ
విజయ హైస్కూలు వెనుక
కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్
హైదరాబాద్-500062
సెల్: 9440712591